క్లుప్తంగా

వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సీతారామనగర్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆయలంలో ధనుర్మాస వ్రత మహోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం స్వామివారిని కాళీయ మర్దన శ్రీ కృష్ణాలంకారంలో అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి సహస్రనామార్చన పూజ, కూడార్రై ఉత్సవం, ఆర్జిత దిన సర్వపూజ, అలంకార సేవ కార్యక్రమాలు శాస్త్రోపేతంగా నిర్వహించారు. సాయంత్రం డోలోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. కార్యక్రమంలో కొప్పురావూరి వెంకట పుల్లారావు, రాజకుమారి, నరసింహమూర్తి, రాజరాజేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు కేటాయించాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని మనుబోతుల చెరువు కాలనీ వద్ద 2017లో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం కోసం స్థల సేకరణ చేసే సందర్భంగా ఖాళీ చేయించిన 15 కుటుంబాల వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని బాధితులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇళ్లు కేటాయిస్తామని 35 ఏళ్లుగా నివాసం ఉంటున్న తమను ఖాళీ చేయించారని, నేడు డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కావచ్చినా ఇంత వరకు కేటాయించలేదని అన్నారు. కలెక్టర్ అనుదీప్ స్థానిక అధికారులతో విచారణ జరిపి అద్దె ఇళ్లలో ఉంటున్న తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సున్నం గంగ, పట్టణ కమిటీ సభ్యుడు లక్ష్మీకాంత్, బాధితులు హిమాంబి, బంటు వెంకటేశ్వర్లు, బంటు రాణి, సావిత్రి, నాగమణి, సుమంత రాజు, టి.లక్ష్మి, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టును ఖండించండి

గుండాల: న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోడె రవిని అశ్వాపురం పోలీసులు అరెస్టు చేయడాన్ని గుండాల ఎంపీపీ ముక్తి సత్యం తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమకు ఇళ్లు ఇప్పించాలని 148 రోజులుగా కొత్తగూడెంలో ధర్నా చేస్తున్న భద్రాచలం వరద బాధితులకు ప్రధాన నాయకత్వం వహిస్తున్న రవిని పోలీసులు కొత్తగూడెం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే విడుదల చేసి, కేసును కొట్టివేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ కోరం సీతారాములు, ఈసం కృష్ణ, అరెం నరేష్, వై.వెంకన్న, అజ్గర్, రాజేష్, రవి పాల్గొన్నారు.

ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి

భద్రాచలంటౌన్: ఏజెన్సీలోని నిరుద్యోగ యువత కొరకు ప్రత్యేక డీఎస్సీని ప్రకటించి భర్తీ చేయాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బోడెబోయిన జయబాబు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ వాల్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులను నష్టపరిచే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 2వ పీఆర్సీ కమిషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. శేఖర్, పూర్ణచందర్‌రావు, రాణి, మమత, రమాదేవి, వరలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

గుండాల: ఈ నెల 11వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ వర్కర్స్ అసోసియేషన్ ఇఫ్టూ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు సారంగపాణి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా విద్యాలయంలో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. యాసారపు వెంకన్న, మానాల ఉపేందర్, ఇర్ప రాజేష్, సునీత, శైలజ, కవిత, లక్ష్మి, ఉష, సుగుణమ్మ, పార్వతి, ఎల్లమ్మ, పాపామ్మ పాల్గొన్నారు.

'రాబోయేది బీజేపీ పాలనే..'

దుమ్ముగూడెం: కేంద్రం, రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసి పాలనసాగిస్తుందని ఆ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి జెట్టి వెంకటరాజు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో బీజేపీ ముఖ్య కార్య కర్తలసమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. ఉభయ రాష్ట్రాల్లో రాబోవు 10 రోజుల్లో రాజకీయంగా అనుహ్య పరిణామాలు చోటుచేసుకోనున్నాయని అన్నారు.బీజేపీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, వెంకన్న, వసంతరావు, గంగారాం, చలపతి, రాముడు, శ్రీను, నర్సింహారావు పాల్గొన్నారు.

సిండికేట్ మాయాజాలం

- అధిక రేట్లకు మద్యం విక్రయాలు
- సిండికేట్ బలంతో బెల్ట్‌షాపుల నిర్వహణ
- పరోక్షంగా రూ.కోట్లలో ఆదాయం


ఓ మద్యం షాపులోని మందు సీసాలు

మణుగూరురూరల్: మణుగూరులో మద్యంషాపుల నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి ఓ ఆఫీస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. సిండికేట్ ఆఫీస్ నుంచి ప్రతీ రోజు మండలాల్లోని బెల్ట్ షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఒక్కొక్క క్వార్టర్‌కు సిండికేట్ రూ.15 నుంచి రూ.20 వరకు అధిక ధర నిర్ణయించి బెల్ట్ షాపు నిర్వాహకులకు సరఫరా చేస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులు సిండికేట్ ధరలకు అదనంగా మరో రూ.20లు మద్యం బాబుల నుంచి వసూలు చేస్తున్నారు. సిండికేట్‌ను ఏర్పాటు చేయడంలో మణుగూరులోని కొంతమంది బడాబాబుల హస్తం ఉంది. ఈ బడాబాబులు మద్యాన్ని వైన్ షాపుల్లో విక్రయించాల్సి ఉండగా.. ఇందిరాగాంధీనగర్‌లో సిండికేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు.

బెల్ట్ నిర్వాహకులతో సమావేశాలు

గత కొన్ని రోజులుగా సిండికేట్ కార్యాలయంలో ధరలపై సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం మద్యంపై ధరలు పెంచడంతో సిండికేట్ నిర్వాహకులు కూడా ప్రస్తుత ధరల కంటే అధిక ధరలకు మద్యాన్ని విక్రయించాలని నిర్ణయించింది. దీంతో నిర్వాహకులు బెల్ట్ షాపుల నిర్వాహకులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు ధరను తగ్గించాలని కోరగా.. సిండికేట్ వారు ససేమిరా అన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం ఉన్న అధిక రూ.20ల ధరలకే బెల్ట్ షాపుల మద్యం సరఫరా అవుతోంది.

అర్ధరాత్రి వరకు నిర్వహణ

సిండికేట్ అండదండలు ఉండడంతో అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు. వీటిని ఇళ్ల మధ్యే ఏర్పాటు చేయడంతో స్థానికులకు పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ విషయాలు అధికారులకు తెలిపినా ఎటువంటి ప్రయోజనమూ లేకుండా పోతోంది. దీంతో బెల్ట్ షాపుల నిర్వాహకుల తీరు మరింత ఇబ్బందికరంగా మారుతోంది. ఎక్సైజ్ అధికారులు స్పందించి వీటిని నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ధరలను నియంత్రించాలి



మణుగూరులో అర్ధరాత్రి వరకు నివాస ఇళ్ల మధ్యలో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను మూసివేయాలి. సిండికేట్, బెల్ట్‌షాపులు మద్యంపై వసూలు చేస్తున్న అధిక ధరలను ఎక్సైజ్ అధికారులు నియంత్రించాలి. మండలంలో అధిక మద్యం ధరలను ఎత్తివేసి ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలి.

– వేమూరి వెంకన్న, స్థానికుడు

మహిళలు ఇబ్బందిపడుతున్నారు..



రాత్రి సమయాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రాత్రి వేళల్లో మహిళలు, పిల్లలు బెల్ట్ షాపుల వల్ల బయటికి రాలేక పోతున్నారు. ట్యూషన్ నుంచి వచ్చే విద్యార్థులు మందుబాబుల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– బర్ల ప్రేమ్‌దాస్, మణుగూరు

కల్యాణలక్ష్మితో భరోసా


అన్నపురెడ్డిపల్లి: చెక్కులను అందజేస్తున్న ఎంపీపీ సున్నం లలిత, జెడ్పీటీసీ భారత లాలమ్మ

బూర్గంపాడు: పేదింటి ఆడపిల్లల పెళ్లికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకంతో ఆర్థిక భరోసా లభిస్తుందని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత అన్నారు.బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం 42 మంది లబ్ధిదారులకు ఆమె కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా పేదింటి ఆడపిల్లల పెళ్లికి ప్రభుత్వం అండగా నిలిచిన పరిస్థితులు లేవన్నారు. ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ పాడియం ముత్యాలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, సర్పంచ్‌లు భూక్యా శ్రావణి, పోతునూరి సూరమ్మ,కొడిమె వెంకటేశ్వర్లు, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 7 కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ సున్నం లలిత, జెడ్పీటీసీ సభ్యురాలు భారత లాలమ్మతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భద్రకాళి, మండల కో–ఆప్షన్ సభ్యుడు బుడేన్, ఆర్‌ఐ మధు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మణుగూరుకు పాదయాత్ర

మణుగూరురూరల్: డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారాధన్‌మహారాజ్ చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర సోమవారం మణుగూరుకు చేరుకుంది. మణుగూరు చేరిన అయన తొలుతగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 90శాతంగా ఉన్న బీసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలు రాజ్యాధికార పీఠాన్ని సాధించేందుకు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ మధు, జిల్లా ఇంచార్జ్ తలారి రాంబాబు, శత్రునాయక్, సతీష్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతకు పరామర్శ

మణుగూరురూరల్: మండలంలో సమితిసింగారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మాదాడి రాజేష్ తల్లి, కోల్‌ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘం మాజీ అధ్యక్షుడు దివంగత మాదాడి సురేష్ సతీమణి మీనాకుమారి ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, స్థానిక వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావులు సోమవారం వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతికాయాన్ని సందర్శించి ఘన నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మండల కోఆప్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.ఖదీర్, ఎంపీటీసీ కమటం నరేష్, ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, మాజీ ఎంపీటీసీ ఏడుకొండలు, టీవీ సుబ్బారెడ్డి, సీపీఐ నాయకులు మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, మోహన్ రావు, సుధాకర్, సర్వర్, కణితి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, బాలస్వామి, వెంకన్న ఉన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

అన్నపురెడ్డిపల్లి: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక కోరారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమంపై ఎంపీపీ సున్నం లలిత అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో ఈ నెల 18 నుంచి ప్రారంభమై మే 26 వరకు కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భారత లాలమ్మ, తహసీల్దార్ భద్రకాళి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకలి బాధలు పట్టవా?

భద్రాచలంఅర్బన్: గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. ఆదివారం ఎమ్మెల్యేల కార్యాలయాలను ఖాళీ కంచాలతో ముట్టడించిన హాస్టల్ వర్కర్లు, సోమవారం ఏటీడబ్ల్యూఓ, తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడించి ధర్నాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకే ముట్టడించి నినాదాలు చేశారు. గిరిజన కార్మికుల ఆకలి బాధలు మీకు పట్టవా అని ప్రశ్నించారు. తమకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, సంక్రాంతి పండుగ రోజు పస్తులు ఉండే దుస్థితి కల్పించవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్, ఆదివాసీ గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, యూనియన్ నాయకులతోపాటు నాగమణి, లక్ష్మి, సుభద్ర, భద్రమ్మ, రాములు, శ్రీను జోడె లక్ష్మి, ఎస్ఎఫ్ఎస్ఐ నాయకుడు భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ రాఘవేంద్రరావు

పినపాక: ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుంచి నిర్వహించిన రెండు జిల్లాల వాలీబాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో మల్లారం –నిమ్మలగూడెం జట్టు పోటీ పడగా మల్లారం జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన మల్లారం జట్టుకు డీఎస్పీ రాఘవేంద్రరావు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. రెండు జిల్లాల వాలీబాల్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందిస్తున్నామని అన్నారు. యువత చెడుదారులకు వెళ్లకుండా క్రీడలను నేర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీటీపీఎస్ సీఈ బిచ్చన్న, సీఐ రాజగోపాల్, ఎంపీపీ గుమ్మడి గాంధీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రవి శేఖర్ వర్మ, రైతుబంధు సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, వాసు బాబు, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గంగిరెడ్డి సతీష్ రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, ప్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆక్రమణదారుల తొలగింపు

చండ్రుగొండ: మండలంలోని తుంగారం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ ఇళ్లను ఆక్రమించిన ముగ్గురిని సోమవారం రెవెన్యూ అధికారులు ఖాళీ చేయించారు. అర్హులైన లబ్ధిదారులకు స్వాధీనం చేశారు. ఈ గ్రామంలో ప్రభుత్వం 30 ఇళ్లను మంజూరు చేయగా.. అందులో 27 మంది అర్హులైన లబ్ధిదారులకు గతంలోనే కేటాయించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్.ప్రసన్న, ఆర్‌ఐ ముత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీడీ పేరుతో విద్యుత్ బిల్లుల భారం

బూర్గంపాడు: అడ్వాన్స్ కన్‌సంప్షన్ డిమాండ్ (ఏసీడీ) పేరుతో వినియోగదారులపై అదనంగా విద్యుత్ బిల్లుల భారం మోపుతున్నారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పున్నంచంద్ ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో అదనపు సెక్యూరిటీ కోసమని విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ బిల్లులను ఎక్కువ చేసి ప్రజలపై భారం మోపుతున్నారని తెలిపారు. వెంటనే బిల్లుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.

అనాథ ఆశ్రమానికి వితరణ

భద్రాచలంటౌన్: పట్టణంలోని కహాల అనాథ పిల్లల ఆశ్రమానికి మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సురక్ష హాస్పిటల్ వైద్యుడు అక్కినేని లోకేష్ వితరణ సోమవారం అందజేశారు. గ్రామీణ వైద్యుడి కుమారుడు సమీర్ పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో కేక్‌కట్ చేసి పిల్లలకు పండ్లు, స్వీట్లు పంచి 50 కేజీ బియ్యాన్ని ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, అజీమ్, సమీర్ ఆశ్రమ నిర్వాహకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకోవాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణలో ప్రభుత్వ భూములను ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోని భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వీసీ దొర డిమాండ్ చేశారు. పట్టణంలోని గౌటల్ అధ్యాయన కేంద్రంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీలో 1/70 చట్టం అమలులో ఉండగా వలస గిరిజనులు అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సున్నం ప్రశాత్, కనకరాజు, రమణబాబు, నరసింహారావు, మల్లేష్, రమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'వెటర్నరీ' నిర్లక్ష్యం

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో అనారోగ్యంగా ఉన్న ఓ కుక్కకు వైద్యసేవలు అందించడంతో సంబంధిత ఉద్యోగులు విఫలమయ్యారు. తమ కుక్కకు పట్టణానికి చెందిన ఇద్దరు పిల్లలు ప్రభుత్వ వెటర్నరీ సంచార వాహన నంబర్ 1962కు ఫోన్ చేసిప్పటికీ కాలయాపన చేశారు. భద్రాచలంలోని పశువైద్యశాలకు కుక్కను తీసుకెళ్లినప్పటికీ సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంతో పాటు సరైన వైద్యం అందించలేదు.

దీంతో కొత్తగూడెం తీసుకెళ్లాల్సి వచ్చింది. భద్రాచలం వెటర్నరీ ఆస్పత్రి సిబ్బంది, మొబైల్ అంబులెన్స్ సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత చిన్నారులతో పాటు జంతు ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ విషయంపై పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మంత్రి కేటీఆర్, భద్రాద్రి జిల్లా కలెక్టర్‌కు ట్విట్టర్ ద్వారా వివరించినట్లు భద్రాచలానికి చెందిన టీం సజీవ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చంద్రకాంత్ నాయక్ తెలిపారు.

దాడులు అరికట్టడంలో విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలంటౌన్: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైన్నాయని భద్రాచలం ఎమ్మెల్యే పొడెం వీరయ్య ఆరోపించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పట్టణ మహిళా కాంగ్రెస్ సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యవసర ధరలపై మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, రవికుమార్, నాగ సతీష్, రాజేశ్వరి, సరిత, రాణి, రమణ, హసీన, వసీమా, సత్యవతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద సోమవారం టౌన్ పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 12న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెం వస్తున్న క్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతం అయిన భద్రాచలం పట్టణంలో శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ తనిఖీ నిర్వహించారు. కాగా ఇదే విషయంపై ఏఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ.. పట్టణంలోని ఏవరైన కొత్త వ్యక్తులు లేదా, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

గుండాల: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడల్లో ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు సూర్య అన్నారు. మండల కేంద్రంలో టీడీపీ జిల్లా నాయకులు, గుండాల ఎంపీటీసీ సంధాని జ్ఞాపకార్థంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంధాని భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన సేవలు, అభివృద్ధి పనులు మరచిపోలేనివని అన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్‌లు కోరం సీతారాములు, కొడెం ముత్యమాచారి, ఎంపీటీసీ క్రి ష్ణారావు, కొడెం వెంకటేశ్వర్లు, వివేవవర్ధని కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, చోటు, రమేష్, దుర్గ,పవన్, కళ్యాణ్, వరప్రసాద్, రాదా, శ్రీనివాసరెడ్డి, సురేష్, రాము, ఆరిపాష, మనోజ్, సాయి, ప్రవీణ్, రహీం, సంతోష్, సమ్మయ్య, రవీందర్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

గుండాల: చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు సూర్య చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. బాటన్ననగర్, గణాపురం, తక్కెళ్లగూడెం గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మామకన్ను సర్పంచ్ కొడెం ముత్యమాచారి, సాయనపలి ఎంపీటీసీ కల్తి క్రిష్ణారావు, చేతన్ ఫౌండేషన్ సభ్యులు భూక్యా సత్తులాల్, షేక్ రసీద్, చిట్టెం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి స్థల విరాళం


స్థలం పత్రాలు అందజేస్తున్న లక్ష్మారెడ్డి దంపతులు

అశ్వాపురం: మండల పరిధిలోని మిట్టగూడెం గ్రామంలో ముస్లిం ప్రార్థనల కోసం మసీదు నిర్మాణానికి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గజ్జల లక్ష్మారెడ్డి, అలివేలు దంపతులు రెండున్నర గుంటల స్థలాన్ని సోమవారం విరాళంగా ఇచ్చారు. స్థలానికి సంబంధించిన ధ్రువ పత్రాలు లక్ష్మారెడ్డి దంపతులు అశ్వాపురం మసీదు కమిటీ పెద్దలకు అందజేశారు. మసీదు నిర్మాణానికి స్థలం విరాళంగా ఇచ్చిన లక్ష్మారెడ్డి దంపతులకు ముస్లిం పెద్దలు, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బడి బయట పిల్లల సర్వే

అశ్వారావుపేటరూరల్: బడి బయట ఉన్న పిల్లల వివరాలను సేకరించేందుకు సోమవారం నుంచి విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని నందమూరినగర్, అల్లూరి సీతారామరాజు కాలనీ ప్రాంతాల్లో సీఆర్పీ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఇంటింటికీ వెళ్లి బడి బయట పిల్లల వివరాలను సేకరించారు. వారి తల్లిదండ్రులను కలిసి డ్రాప్ అవుట్‌కు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ రెండు ప్రాంతాల్లో తొమ్మిది మంది విద్యార్థులను గుర్తించి వారి వివరాలు నమోదు చేసుకున్నారు. డ్రాప్ అవుట్ అయిన వారిలో 6 నుంచి 14 ఏళ్లలోపు ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలలు, యూఆర్‌ఎస్‌లు, కేజీబీవీల్లో చేర్పించేలా, 15 నుంచి 19 ఏళ్ల వారైతే ఓపెన్ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఎంసీ చైర్మన్ జ్యోతి, హెచ్‌ఎం నారాయణమ్మ పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

మణుగూరురూరల్: నిజామాబాద్‌లో న్యాయవాదిపై కలెక్టర్ అన్యాయంగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ కోర్ట్ న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు రక్షణ చర్యలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు పానుగోటి కిషన్‌రావు, కందిమళ్ల నరసింహరావు, పోశం భాస్కర్, దాసరి కవిత, వాసవి, అన్నపురెడ్డి లావణ్య, చిర్రా సరస్వతి, వలసాల శైలజ, అనంతుల సంధ్య, జాడి చొక్కారావు, అన్వేష్, శ్రీను పాల్గొన్నారు.


వాలీబాల్ టోర్నమెంట్

దుమ్ముగూడెం: మండలంలోని అచ్చితాపురం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్టు ఏపీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వరకు దుమ్ముగూడెం, చర్ల మండలాల మండల స్థాయి దివంగత సోయం నవీన్‌కుమార్ మెమోరియల్ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మొదటి విజేతకు రూ.15,116,ద్వితీయ బహుమతి రూ.7516లతో పాటు ట్రోఫీలను అందజేయనున్నట్టు తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 10వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు 9441073806, 9505431700, 9573455884 నంబర్లను సంప్రదించాలని కోరారు.

పంట నమోదు తప్పనిసరి

అన్నపురెడ్డిపల్లి: యాసంగిలో పంటలు సాగు చేస్తున్న రైతులు తమ పంటలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి అనూష సూచించారు. మండల పరిధిలోని అబ్బుగూడెంలో సోమవారం పంట నమోదును కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. రైతులు తమ పంటలను సంబంధిత క్లస్టర్ ఏఈఓల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. పంటలలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్ పాల్గొన్నారు.

పొంగులేటి పర్యటన, పరామర్శ


అన్నపురెడ్డిపల్లి: అనుచరులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

అన్నపురెడ్డిపల్లి: మండలంలో సోమవారం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బాలుడు మాందాస్ శశిప్రణయ్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతుడు శశిప్రణయ్ చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు, అండగా ఉంటానన్నారు. తొలిత మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ఆయన అనుచరుడు పర్సా వెంకటేశ్వర్లు నివాసం వద్ద అభిమానులను కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.ఆయన వెంట మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వ విజయబాబు, జారే ఆదినారాయణ, మరకాల లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

చండ్రుగొండ: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం రాత్రి మండలంలో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మద్దుకూరు, రావికంపాడు గ్రామాల్లో పర్యటించిన ఆయన ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. తొలుత మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జారే ఆదినారాణ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, కిరణ్‌రెడ్డి, చెవుల చందర్‌రావు పాల్గొన్నారు.

దమ్మపేట: బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండల పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం మండల పరిధిలోని నాచారం గ్రామంలో చీకటి ఆదినారాయణ తల్లి ఇటివలే అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలోని పలువురిని పలకరించి, ఏ కష్టం వచ్చినా తనవంతుగా ఆదుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, బీఆర్‌ఎస్ నాయకులు జారే ఆదినారాయణ, కోటగిరి సత్యంబాబు, రావు గంగాధరరావు, యర్రగొర్ల రాధక్రృష్ణ, పర్వతనేని ప్రసాద్, రావు రవిశంకర్, చామర్తి గోపీశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.